ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 08 మార్చి, 2024, పేజీలు 12

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల వారికి చేయూత....జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అర్హులైన చేతివృత్తుల వారిని గుర్తించి అభివృద్ధి చెందేందుకు చేయూత అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కోవ హనుమంతరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రఘు లతో కలిసి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో లబ్ధిదారులను గుర్తించడం పై జిల్లాలోని పంచాయితీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం జిల్లాలోని 334 గ్రామపంచాయతీలు, 2 పురపాలక సంఘాల పరిధిలో 18 రకాల చేతి వృత్తుల వారి నుండి కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన వారిని గుర్తించి వివరాలను జిల్లా స్థాయి అమలు కమిటీకి సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి 18 సంవత్సరాలు నిండిన వారు, కుటుంబంలో ఒకరికి పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు వివరాలతో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరువాయి 2లో...




## ప్రతి ఉపాధి కూలీకి 100 రోజుల పని కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,07మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులలో ప్రతి ఉపాధిహామీ కూలీకి 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి దత్తుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులలో ఉపాధిహామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం కావడంతో పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాబ్కార్డు గల ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.



2 లో

## రూ.20.90 కోట్ల అంచనాతో మున్సిపల్ బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం

**- బెల్లంపల్లిలో భూ ఆక్రమణలపై కటిన చర్యలు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ - మున్సిపల్ అభివృద్ధికి రాజీ పడేది లేదు ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,మార్చి07,సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ 2024-25సంవత్సరానికిగాను మున్సిపాలిటీ రూపొందించిన రూ,20.90 కోట్ల అంచేనా బడ్జెట్‌కు శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్షతన జరిగిన మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,ఎమ్మెల్యే గడ్డం వినోద్ , మునిసిపల్ కమీషనర్ మల్లారెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌లుపాల్గొన్నారు. 2లో




## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని దీక్షా జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రం లోని సీసీ కెమెరాలను పరిశీలించి, కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జవాబు పత్రాల తరలింపు సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 5819 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5588 మంది హాజరయ్యారు, 231 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.





# ప్రతి ఉపాధి కూలీకి 100 రోజుల పని కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్






(మొదటి పేజీ తరువాయి )

అనంతరం జైపూర్ మండల తహశిల్దార్ కార్యాలయం నుండి నిర్వహించిన ఓటు హక్కు అవగాహన ర్యాలీలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల తహశిల్దార్ వనజారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 18 సం౹౹లు వయస్సు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశ అభివృద్ధి సాధ్య పడుతుందని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, 18 సం౹౹లు నిండిన వారు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బుగ్గ ఆలయాన్ని సందర్శించిన డిసిపి



**బెల్లంపల్లి టౌన్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లిలోని బుగ్గ ఆలయాన్ని మధ్యాహ్నం డీసీపీ మంచిర్యాల ఏసీపీ బెల్లంపల్లితో కలిసి బందోబస్తును పరిశీలించి, గుడిలో పూజలు చేసి బందోబస్తును సజావుగా పూర్తి చేసేందుకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తును జాగ్రత్తగా చూసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ, వన్ టౌన్, సిఐ,టూ టౌన్ ఎస్ఐ. వన్ టౌన్ ఎస్ఐ తాళ్ల గుజ్జల ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల వారికి చేయూత....జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

( మొదటి పేజీ తరువాయి )

జిల్లాలోని గ్రామపంచాయతీలలో 100 ఆస్తి పన్ను వసూలు చేయాలని, వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. హరితహారం క్రింద నాటిన మొక్కలను కాపాడాలని, గ్రామపంచాయతీలలో ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, వైకుంఠధామాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతుల కల్పనపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం శిక్షకులు రాజేష్ యాదవ్, ఆసిఫాబాద్, కాగజ్



నగర్ డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, సురేందర్, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**సారంగాపూర్ మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శ నిర్మల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అటవీ దేవాదాయ న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఇటీవల సారంగాపూర్ మండలంలోని జౌలి గ్రామ సర్పంచ్ బంగ్లా భాగ్యలక్ష్మి మధుకర్ తల్లి మృతిచెందారు. గురువారం స్వగ్రామనికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కారు ప్రమాదంలో గాయపడిన డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డిని స్వగృహమైన కౌట్ల బి వచ్చి వారిని కూడా పరామర్శించారు. ఆయన వెంట నల్ల వెంకట్రామిరెడ్డి, అల్లోల మురళీధర్ రెడ్డి, మాధవరావు, రాజ్ మహమ్మద్, లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



# రూ.20.90 కోట్ల అంచనాతో మున్సిపల్ బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం

( మొదటి పేజీ తరువాయి )

2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ మున్సిపల్ సాధారణ ఆదాయము రూ,, 5.74 కోట్లు, గ్రాంట్లు 1.30 కోట్లు, డిపాజిట్ లు, అడ్వాన్సులు రూ,,17 లక్షలు మొత్తం రూ,,13.26 కోట్లు ,ప్రారంభ నిలువ రూ,,1.93 కోట్లు,సాధారణ నిధులు,గ్రాంట్లు మొత్తం రూ,,20.90 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ ను చైర్ పర్సన్ జక్కుల శ్వేత సభలో ప్రవేశపెట్టగా బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదంతెలిపింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి కింద పనిలోకి తీసుకున్న 20 మంది కార్మికులను అవసరాన్ని బట్టి వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వారిని పూర్తిస్థాయిలో పనిలోకి తీసుకోవాలని ఎలాంటి నిబంధనలు లేవని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ పట్టణ ప్రగతి కింద మున్సిపాలిటీలో పనిలోకి తీసుకున్న 20 మంది కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని




ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కోరారు. బెల్లంపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పరిచేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు సహకరించాలని అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మున్సిపల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైతే బెల్లంపల్లి అభివృద్ధికి నిధులు తీసుకు వచ్చే విషయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుపడే విధంగా వారితో పనులు చేయించాలని మున్సిపల్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే కోరారు. వారం పది రోజుల్లో గా పట్టణ ప్రగతి కార్మికులను పనిలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పట్టణ ప్రగతి కార్మికులను పనిలో తీసుకోవాలని ఎలాంటి నిబంధన లేవని స్పష్టం చేశారు. కానీ అవసరాన్ని బట్టి పనిలోకి తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కు సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు దామెర శ్రీనివాస్,బండి ప్రభాకర్ యాదవ్ యాదవ్, సూరం సంగీతలు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, దీంతో రానున్న రోజుల్లో ఇక్కడ ప్రభుత్వ లేకుండా పోతుందని ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి భూకబ్జాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీ ఈ మక్సూద్ అలీ, ఏ ఈ సందీప్, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ అప్సర్, బుఖ్య రాములు నాయక్, సురేష్, మధు, సముద్రాల లావణ్య, లీల, గోసిక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అందరిని అలరించిన అల్ఫోర్స్ వార్షికోత్సవ సందడి

- కళా వైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ సాంప్రదాయ్ వేడుక

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**



సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని మరియు కార్యకలాపాలను ఉత్సాహంగా పూర్తి చేయవచ్చునని ఏలేటి మహేశ్వర్ రెడ్డి , శాసనసభ్యులు , బి.జె.పి శాసనసభాపక్ష నేత, డా. ఎ.రవీందర్ రెడ్డి , జిల్లా విద్యాధికారి, నిర్మల్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా వైభవంగా నిర్వహించినటువంటి "అల్ఫోర్స్ సాంప్రదాయ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు" కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూల మాల వేసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను దిగ్విజయంగా ప్రారంభించారు.ప్రతి ఒక్కరు తరగతి గదుల్లో చాలా ఉత్తమంగా వ్యవహరించి, శ్రద్దతో, ఏకాగ్రతతో అధ్యాపకులు భోదించే విషయాలను తు.చ. తప్పకుండ విని విశ్లేషించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రగామిగా నిలుపేందుకు ప్రోత్సాహం అందించి సాధించే దిశగా పయనించాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి సారాధ్యంలో విద్యార్థులు సంచలన విజయాలను నమోదు చేయడం చాలా గొప్పవిషయమని మరియు ప్రారంభం నుండే అత్యుత్తమ కీర్తిని స్వంతం చేసుకోవడం వారి వ్యవహారా శైలికి ఒక గొప్ప నిదర్శనమని అభివర్ణించారు. డా.ఎ.రవీందర్ రెడ్డి , జిల్లా విద్యాధికారి, నిర్మల్, మాట్లాడుతూ నేడు ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు పొందిన చంద్రయాన్-3 ని అభివృద్ధి చేయడంలో ఐ.ఐ.టి విద్యార్థులు చాలా కీలకంగా వ్యవహరించి దాన్ని విజయవంతం చేయడంలో పాత్రులు అవడం చాలా గొప్ప విషయమని చెప్పారు. అతి చిన్న వయస్సులోనే విద్యార్థులు శ్రద్ధతో ప్రణాళిక బద్ధంగా తరగతులను వింటు చెప్పిన విషయాలను సాధన చేస్తు ముందుకు కొనసాగుతున్నారని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 34 సం.లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎనలేని కృషి చేస్తున్నాయని , విద్యాభివృద్ధికై నూతన ఒరవడిని సృష్టిస్తు సమాజంలో మార్పులకు అనుగుణంగా మరియు ప్రవేశపెడుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడం జరుగుతుందని చెప్పారు.ప్రతిఒక్కరు విద్యతో పాటు నైతిక విలువల పట్ల శ్రద్ద వహించి ఆదర్శంగా నిలవాలని కోరారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు

## ఎం.పి.డి.వో కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలిలన

- పలు సూచనలు అందించిన కలెక్టర్

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**





నిర్మల్ ఎం.పి.డి.వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే వంట గ్యాస్ సబ్సిడీ కోసం వినియోగదారులు ఆన్లైన్ లో ఫోన్ నెంబర్, ఆధార్, గ్యాస్ కన్స్యూమెర్ ఐడీ నీ తప్పునిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులలో తప్పులు నమోదైతే వాటిలో వివరాలు సరిచేయాలని ఆయన అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ గోవింద్, ఎంపిడిఓ గజానంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

**సోన్, మార్చి 07 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన వ్యక్తి పురుగుల మందు త్రాగి చనిపోయినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన మృతుడు పాల్దె శ్రీనివాస్ వయస్సు (43) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై, ప్రతిరోజు మద్యం త్రాగుతుండడంతో ఎలాంటి పని చెయ్యకుండా తాగుతూ తిరుగుతున్నావని, తమకు 11 సంవత్సరాల పాప ఉన్నదని, ఏదైనా పని చేసుకుంటూ ఉండాలని మృతుడి భార్య, అతని తల్లి మందలించడంతో మృతుడు ఈనెల 1వ తేదీన సాయంత్రం 7 గంటలకు నుండి బయటకు వెళ్లి, రాత్రి అయినా ఇంటికి రాలేదని తన కుటుంబ సభ్యులు వెతుకుతూ వెళ్లగా మృతుడు తన తోటలో పడి ఉండుట గమనించిన కుటుంబ సభ్యులు మృతుడి దగ్గరకు వెళ్లి చూడగా తన వద్ద ఎదో గుర్తు తెలియని పురుగుల మందు వాసనా వస్తుందని పురుగుల మందు తాగి ఉండొచ్చని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అదే రోజు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రోజున చనిపోయినడని తన భార్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## సోన్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో వైభవంగా శివరాత్రి వేడుకలు ప్రారంభం



**సోన్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండల కేంద్రంలోని గొడిసేర్యాల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయం స్వామివారికి విశేష పూజలు జరిపారు.అనంతరం స్వామివారి పచ్చతోరణాలతో పందిరిని అలంకరించారు.భాజ భజంత్రీల నడుమ మహిళలు మంగళహారతులతో గంగాదేవికి హారతిచ్చారు.గంగాజలాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.స్వామి వారికి అభిషేకం జరిపారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ వ్యవస్థాపకులు సదానంద్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మహా శివరాత్రి వేడుకలు సందర్భంగా శివపార్వతుల కల్యాణం,ఒగ్గు కథ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సుడిగాలి పర్యటన,పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి టౌన్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి పాల్గొన్నారు. మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై పాలకవర్గంతో చర్చించారు. పలు అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలర్లు సిబ్బంది ఉన్నారు.సుడిగాలి పర్యటనలో భాగంగా బెల్లంపల్లి మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం జరుగే మహాశివరాత్రి మహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని ఆలయ కమిటీ ఛైర్మన్ మాసాడి శ్రీదేవి ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు. పాల్గొన్నారు గ్రంథాలయ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించి తమ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీరు చెప్పినట్టుగా అధికారులకు ఆదేశిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట, మార్చి 07 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో రంగపేట గ్రామములో మహిళ దినోత్సవ సందర్భంగా గురువారం టీచర్లకు దిన,అనురాధ,లావణ్య సాలులతో సన్మాన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో టీచర్ తిరుపతి, అంబేద్కర్ జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిప్పాకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్, చొప్పదండి మనోహర్, బాపు, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 08 మార్చి 29,2024

# అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం అమలు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్యారెంటీలలో భాగంగా జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ కాలనీ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గృహజ్యోతి పథకంలో గృహ అవసరాల కొరకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, గతంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన బిఆర్ ఎస్ నాయకులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**



ఎల్ఆర్ఎస్ ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఖానాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రన్ని గురువారం రోజున బిఅర్ఎస్ పార్టీ నాయకులు.అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అన్నింటిని తప్పకుండా అమలు చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 25 లక్షల 44 వేలమంది లబ్ధిదారులపైన కనీసం లక్ష రూపాయల చొప్పున భారాన్ని మోపేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైంది అని అన్నారు. రాష్ట్ర ప్రజల పై ఎల్ఆర్ఎస్ ద్వారా 20వేల కోట్ల రూపాయలకు పైగా భారం పడుతుంది కావునా అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా అధికారంలో వచ్చినాక మరొక తీరుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ది జరిగేలా ఎల్ఆర్ఎస్ ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా గంగన్న,పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు,మాజీ జడ్పీటిసి రాము నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, శనిగారపు శ్రవణ్, కారింగుల సుమన్, సల్ల చంద్రహస్, ఎనుగందుల నారాయణ,సంద రాకేష్, చింటు, రహీం,అర్షద్ ఖాన్, మజర్ ఖాన్,బాబర్, కలిమ్, దయాకర్, లాజర్,నరేష్, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి చేతుల మీదుగా అంగన్వాడి భవన ప్రారంభం




**బోథ్ టౌన్,మార్చ్ 07,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతిలో బోథ్ జడ్పిటిసి నిధులు 5 లక్షలతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనంను బోథ్ జడ్పిటిసి డాక్టర్ సంధ్యరాణి గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగ మాట్లాడుతు సుమారు 17 సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనంను ఇప్పుడు తన నిధులతో పూర్తి చేయడం ఎంతో సంతోషంగా ఉందని సుమారు జడ్పి నిధుల నుండి 20 లక్షలతో గ్రామపంచాయతిలో హైమస్ లైట్ సైడ్ డ్రైన్స్ అంగన్వాడీ భవన నిర్మాణ పనులు చేయడం జరిగిందని. ఇలాంటి మంచి పనులకు తనవంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని. గ్రామపంచాయతి సర్పంచ్ చోరవతోనే పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా జడ్పిటిసి గారిని గ్రామస్తులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ,తొడషం కైలాష్, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, గ్రంథాలయ డైరెక్టర్ రమణగౌడ్, అంగన్వాడీ సుశీల,గ్రామస్తులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభం

## - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కలెక్టర్ బాధావత్ సంతోష్



**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రారంభించారు. ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడిగా గౌరీకర్ రాజు



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా గౌరికర్ రాజు పేరును బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి ఉత్తమ సేవలు చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని గౌరికర్ రాజు ను పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించామని జాన్సన్ నాయక్ అన్నారు.. అనంతరం గౌరీకర్ రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతనికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.పట్టణ అధ్యక్షుడిగా నియమాకం చేయడం పట్ల నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాము నాయక్, రాజ గంగన్న, శ్రవణ్ ,సుమన్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి మరియు పలు సమస్యలపై ఎమ్మెల్యే ను కలిసిన కౌన్సిలర్లు

**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామినిమర్యాదపూర్వకంగా కలిసిన బెల్లంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు నాయకులు. అనంతరం బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీ వార్డుల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు కరెంటు పోల్స్,సీసీ రోడ్స్, డ్రెన్స్, సానిటేషన్ మున్సిపల్ లేబర్స్ పలు సమస్యలపై అలాగే బెల్లంపల్లి పట్టణానికి ముల్కల్ల నుండి గోదావరి వాటర్ తీసుకురావాలని ఎమ్మెల్యే వినోద్ తో చర్చించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బెల్లంపల్లి పట్టణంలో మున్సిపాలిటీ వార్డుల అభివృద్ధికై త్వరలోనే ఫండ్స్ కేటాయించి వర్క్ స్టార్ట్ చేపిస్తామని అలాగే గంగా వాటర్ విషయంపై బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికై ముఖ్యమంత్రి తో మాట్లాడి బెల్లంపల్లికి ముల్కల్ల గంగ వాటర్ తీసుకొస్తామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలియజేయడం జరిగింది.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలి .... ఎస్పీ కే.సురేష్ కుమార్

- జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌ల ఏర్పాటు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి - గత ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలి





ఆసిఫాబాద్ ప్రతినిధి
7 మార్చ్ సూర్య మేజర్ న్యూస్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు,చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ క్రమశిక్షణకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అప్రమత్తంగా తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లోని ముఖ్యమైన సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌ల ఏర్పాటు చేయాలి అని అన్నారు. గత ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని,వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. అల్లర్లు, సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య,కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లాలోని సిఐలు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గోదాదేవి ఆలయ నిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :

ఖానాపూర్ పట్టణంలోని విద్యనగర్ కాలానికి చెందిన వెంకటరమణచార్యుల నివాస గృహంలో నూతనంగా నిర్మించబోతున్న గోదాదేవి ఆలయ నిర్మాణ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం హాజరై, పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాదేవి ఆలయ నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందని,తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్స్ నాయకులు కుర్మా శ్రీనివాస్,నాయకులు తోట సత్యం,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం



భైంసా,మార్చ్ 07,సూర్య మేజర్ న్యూస్

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన దెబ్బడి సునయన ఉల్లాస్ తన 25 వ పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద పిల్లలకు, అనాధ అభాగ్యులకు అన్నదానం నిమిత్తం భైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఎం.ఆంజనేయులుకు రూ.3100అందించారు.అనంతరం ఆ డబ్బుతో ఆయన వంట సరుకులు కొని వంటచేసుకొని కుంటాల మండలం బూర్గుపెల్లి గ్రామ పరిసరప్రాంతాల్లో నివసిస్తున్న పేదవారికి,భైంసా మండలం వానల్ పాడ్ సరిహద్దులలో గల ఇటుక బట్టి కార్మికులకు వారి పిల్లలకు దాదాపు 100మందికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలిని తీర్చడానికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్,

వాంకిడి. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్నీ సౌకర్యాలు కల్పించాలని జిల్లా పాలనాధికారి వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు పాలనాధికారి దీపక్ తివారితో కలిసి తనిఖీ చేశారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవాలని తప్పనీ సరిగా త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. మాస్ కాపియింగ్ కు అవకాశం కల్పించకూడదన్నారు. తదితర విషయాలపై కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ కు సూచనలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి ధరణిలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ రికార్డులు, దరఖాస్తులు పరిశీలించారు. ఎమ్మార్వో రోహిత్ కు పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో మురికి కాలువలను పరిశీలించారు. డ్రైనేజ్ వ్యవస్థపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.



# డివైఎఫ్ఐ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన జెడ్పిటీసీ అజేయ కుమార్

వాంకిడి, మార్చి 7,సూర్య మేజర్ న్యూస్,

మండల కేంద్రంలో డివైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను గురువారం వాంకిడి జెడ్పిటిసి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట అరుణతార భగత్ సింగ్ వర్ధంతిని సందర్భంగా పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయు, డివైఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు టికానంద్. ఉపాధ్యాక్షుడు చాపిడి పురుషోత్తం, నాయకులు.సతీష్,దుర్గంరాజ్‌కుమార్,దుర్గం నిఖిల్,వడ్డూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు పనులు పరిశీలన

వాంకిడి, మార్చి 7,సూర్య మేజర్ న్యూస్,

మండలంలోని ఖమానా రహదారి పై రూపాయలు 1.50 కోట్ల తో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఎంపీటీసీ హిప్రే ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. నాసిరకం పనులు చేపడితే ఉపేక్షించేది లేదని గుత్తే దారుని హెచ్చరించారు.



# సంస్కార్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

భైంసా,మార్చ్ 07,సూర్య మేజర్ న్యూస్

భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భైంసా మండల ఎంపీపీ అబ్దుల్ రజాక్, భైంసా జెడ్పిటిసి సోలాంకి భీమ్రావు,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ పటేల్,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి,పాఠశాల ఉపాధ్యాయులు మమత,శిరీష,రుచిత,రజిత, వైశాలి,రాజశ్రీ,ఆకాష్ పటేల్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పార్టీకి రాజీనామా

**చింతలమానేపల్లి,మార్చి07,సూర్య మేజర్ న్యూస్ :**

చింతలమానెపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ డబ్బులు నానయ్య, జెడ్పిటిసి డబ్బుల శ్రీదేవి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీమ్ హుస్సేన్‌తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకన్న పార్టీకి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బిఎస్పి, బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని మాజీ సీఎం కెసిఆర్ ప్రకటించడంతో మా మనోభావాలు దెబ్బతీసేలా బీఆర్ఎస్ ప్రవర్తించిందని, ఏళ్లుగా బీఆర్ఎస్‌లో పని చేస్తే కనీసం మమ్ములనుగాని,జిల్లా అధ్యక్షులు కోనేరు కోనప్పను గాని సంప్రదించకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పొత్తు పెట్టుకోవడం తీవ్రంగా ఖండిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. కోనేరు కోనప్ప ను ఓడించడంలో పాత్ర పోషించిన వ్యక్తిని బీఆర్ఎస్ పార్టీ కలుపుకొని పోవడం ఇంతవరకు సమంజసం అని,వాళ్లు పొత్తు పెట్టుకోవడంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని మమ్ములను ఒక్క మాట కూడా విచారించకపోవడం బాధాకరమని ఈ సందర్భంగా వాక్యానించారు.కోనేరు కోనప్ప తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి, ఆయన వెంటే ఉంటామని ఈ



సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం శివాజీ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు వైస్ ఎంపీపీ మనోజ మండల్ , సింగిల్ విండ వైస్ చైర్మన్ తోంబ్రే మారుతి ఎంపీటీసీ లు జటో ధనరాజ్ జాబరి రాజన్న, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు తొంబ్రె సురేష్ బల్హారపు రాజన్న నందిపేట రామయ్య డోకే నారాయణ జగదీష్ తివారి జొన్న గారి సత్యనారాయణ కవ్వాల సాగర్ ఉప్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాదీఖానా స్థలం కబ్జా నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

**- వినతి పత్రం అందజేసిన మైనారిటీ నాయకులు**



**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్ కు షాదీఖానా స్థలం కబ్జా చేసి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకొని భూకబ్జాదారుల నుండి షాదీఖానా స్థలం కాపాడి బెల్లంపల్లి మైనారిటీలకు అప్పగించాలని మైనారిటీ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించడం జరిగింది. కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ త్వరలో అక్రమకట్టడాలు తొలగించి మైనారిటీ లకు న్యాయం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.వినతిపత్రం అందించిన వారిలో అన్వర్ ఖాన్, యండి గౌస్, అమానుల్లాహ్ ఖాన్, అఫ్జాల్ బాబా, యండి ఇక్బాల్, యండి ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీకి ఫ్రీజర్ ను విరాళంగా అందించిన దేవాపూర్ ఓరియంట్ సిమెంట్స్

**దేవాపూర్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**

దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుండి 8 లక్షల విలువ గల మైనస్ 80 డిగ్రీల సెల్సియస్ టెంపరేచర్ ప్లాస్మా స్టోరేజ్ డీప్ ఫ్రీజర్ ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి విరాళంగా అందించారు. గురువారం దేవాపూర్ లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డికి కంపెనీ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ జోషి మాట్లాడుతూ కంపెనీ ప్రెసిడెంట్ సత్య బ్రతశర్మ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులు నుండి జిల్లా ప్రజల సౌకర్యార్థం, ప్రభుత్వ ఆసుపత్రిలోని నిరుపేదల వైద్యం కొరకు, అదేవిధంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం, జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ల సూచన మేరకు ప్రజల సంక్షేమ కొరకు అందజేయడం జరిగిందని తెలిపారు. దీనిని జిల్లాలోని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్లాస్మా డీప్ ఫ్రిజర్ అందజేయడం మూలంగా జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది తెలిపారు.ఈ సందర్భంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిమెంట్ కంపెనీ హెచ్ఆర్ జిఎం ఆనంద్ కులకర్ణి, మెటీరియల్ జిఎం బాలమురళి, లైజాన్ అధికారి తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చందూరి మహేందర్, కాసర్ల శ్రీనివాస్, సురభి శరత్ కుమార్, బెల్లంపల్లి సబ్ డివిజన్ సభ్యుడు సూరం లక్ష్మీనారాయణ, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎంలపై అవగాహన కార్యక్రమం



**కడెం,మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో బూత్ నంబర్ 177 మరియు 177లలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కొత్తగా ఓటు హక్కు ను పొందిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, రాబోయే ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలో నేర్చుకున్నారు. ఇందులో బిఎల్ఓ నేదురి విజయ నిర్మల , సూపర్వైజర్ ఫకీర్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వెంకట రమణ, బీజేపీ నాయకులు పడాల రాజేష్, నాయకులు నేదురి జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# కడెం నూతన ఎస్సైగా కృష్ణ సాగర్ రెడ్డి



**కడెం,మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండల నూతన ఎస్సైగా గురువారం కృష్ణ సాగర్ రెడ్డి భాద్యతలను చేపట్టారు.ఇంతకు ముందు ఇక్కడ భాధ్యతలు నిర్వహించిన కొసన రాజు లోకేశ్వరంనకు బదిలీ కాగా సారంగాపూర్ మండలంలో భాద్యతలు నిర్వహించిన కృష్ణ సాగర్ రెడ్డి కడెంనకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ, అధికారులు,నాయకులు,మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అన్నారు.

# బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి మూసివేసే కుట్రను యాజమాన్యం మానుకోవాలి

**- ఐ ఎన్ టి యు సి సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సిద్దంసెట్టి రాజమౌళి డిమాండ్**

**బెల్లంపల్లి, మార్చ్ 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసివేసే కుట్రను యాజమాన్యం వెంటనే నిలిపివేయాలని ఐ ఎన్ టియుసి సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సిద్దం సెట్టి రాజమౌళి,నాయకులు పేరం శ్రీనివాస్,సోకాల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. సింగరేణిలో ఎంతో భవిశ్యత్ ఉన్న బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి నిర్వీర్యం కావడానికి టీ బీ జీ కే ఎస్ సంఘం ప్రధాన కారణమన్నారు. ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న డిప్యూటీ సిఎంవో రామల శౌరి, టీ బీ జీ కే ఎస్ సంఘానికి తొత్తుగా మారి ఆసుపత్రిలో వైద్య నిపుణులను, సిబ్బందిని నియమించకుండా ఉన్న సిబ్బందిని మరింత తగ్గిస్తూ పనిచేస్తున్న సిబ్బందిపై అధిక పనిభారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆసుపత్రిలో వైద్య నిపుణులను,వైద్య సిబ్బందిని నియమించేందుకు సింగరేణి సీ అండ్ ఎండీబలరాం నాయక్ అంగీకరించారని వారు పేర్కొన్నారు. కానీ కక్ష సాధింపు ధోరణితో ఉన్న డివైసీఎంవో అధికారులకు తప్పుడు సంకేతాలు పంపుతూ ఆస్పత్రిని కావాలని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆసుపత్రి మూసివేత విధానాలను విరమించుకొని వైద్య నిపుణులను, వైద్య సిబ్బందిని తక్షణమే నియమించాలని వారు కోరారు. కాసిపేట 1,2, శాంతిఖని ,కేకే ఓసి గనుల్లో పని చేస్తున్న కార్మికులకు బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కార్మికులు లేరని ఐఈడీ అధికారులు తప్పుడు లెక్కలు సృష్టించడం సరైంది కాదన్నారు. అధికారులు తమ విధానాలు మార్చుకోని ఎడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అందుకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఓ ప్రకటనలో హెచ్చరించారు.

# ముధోల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా "రైతు గోస"ఆల్బమ్ విడుదల

**భైంసా,మార్చి 07,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం రాజుర గ్రామానికి చెందిన బిరిడే బోజన్న రైతులు పడుతున్న కష్టాల గురించి పాటను రాసి ఆలపించి అందులో నటించడం జరిగింది.సత్య ఇర్గదిండ్ల దర్శకత్వంలో,గాయకుడు ప్యాథరి మహేందర్ సహకారంతో "రైతు గోస"ఆడియో వీడియో ఆల్బమ్ తయారు చేశారు.ఈ ఆల్బమ్‌ను గురువారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాలను కంటికి కనిపించేలా ఆలపించి నటించిన గాయకున్ని మెచ్చుకొని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు అధ్యక్షులు జెట్ల రాజారాం,ఎంపీటీసీ దేవోజి భూమేష్,నిమ్మ రమేష్,అశోక్, ఒరికే పోతన్న, ప్రవీణ్, దేవేందర్, రమేష్,కురుమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు



**మందమర్రి టౌన్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సింగరేణి ఆధ్వర్యంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి అడిషనల్ సిఎంఓ డాక్టర్ ఉషలు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, మగువ లేనిదే మనుగడ లేదని, స్త్రీలు రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలని స్త్రీ ఘనతను చాటారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని, ఎక్కడ స్త్రీలు అగౌరవపరచబడతారో అక్కడ ఎంతటి గొప్ప సత్కార్యాలైన ఫలించవని అన్నారు. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పొందిన చాలా మంది మహిళలు సొంత యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఉపాధి పొందుతున్నారన్నారని, మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా నారిమణులు నిర్వహించిన సాంస్కృత ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఐ అండ్ సిఏడి మాజీ డివై ఇంజనీర్ వై శారద హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, జిఎం కార్యాలయ మహిళ సిబ్బంది, లేడీస్ క్లబ్, సేవా సమితి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలి

### - అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్

**మంచిర్యాల, మార్చి 07, సూర్య మేజర్ న్యూస్.**
మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక పరంగా అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎం డీ పిల్లి రవి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వందఫీట్ల రోడ్డులో గల తమ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను ఛైర్మన్ శ్రీధర్, ఎండీ రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుడమి నుంచి ఆకాశపు అంచుల దాకా అనంత విశ్వం అతివలదే నని, మారుతున్న కాలానికి అనుకూలంగా మహిళలు జాగృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం, అన్నింటా సగంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు. మహిళల పట్ల పురుషులు ఆలోచన ధోరణి



మారాలని అన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని అన్నారు. విద్యా, వైద్యం, రాజకీయం, వ్యాపారం, అంతరిక్షం వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ సాధికారత దిశగా అడుగులు వేస్తూ పురుష శక్తికి తాము ఏమి తీసుపోమని చెబుతుందని స్త్రీ శక్తి అని అన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన సమాజ అభివృద్ధి కి మూలమని అన్నారు. లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ సాంకేతికలు, లింగ సమానత్వం వైపు పురోగతి సాధించి అన్ని రంగాల్లో మహిళలు సమాన అవకాశాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎస్టేట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కిషన్, సంతోష్,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను చైతన్యవంతులు చేసేందుకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**
ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మున్సిపల్ ఛైర్మెన్ ఈశ్వర్‌తో కలిసి తిలకించారు. జిల్లాలో వందశాతం ఓటింగ్ నమోదు దిశగా ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సంఘాలు ముగ్గుల పోటీలు, మెహిందీ పోటీలు నిర్వహించారు. వివిధ రూపాల్లో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లను చైతన్యవంతులు చేసేందుకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కలెక్టరేట్ తో పాటు మండలకేంద్రాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని డిఆర్.డివో విజయలక్ష్మి తెలిపారు. ఉత్తమ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగయ్య, అధికారులు, సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## మహిళల హక్కుల రక్షణకే న్యాయస్థానాలు

### - సీనియర్ సివిల్ జడ్జి మారం అర్పిత రెడ్డి
### - ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**లక్షెట్టిపేట,మార్చి 07, సూర్య మేజర్ న్యూస్.**
మహిళా హక్కుల కొరకై న్యాయస్థానం పని చేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీనియర్ సివిల్ జడ్జి మారం అర్పిత రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని న్యాయస్థాన ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్,




న్యాయవాదులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాలువాతో ఘనంగా మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా లక్షెట్టిపేట మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంపీడీవో సరోజ ఘనంగా నిర్వహించారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్, కార్యాలయ మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా అంబేద్కర్ వారసుల కాలనీ రంగపేట అధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దేవేందర్ రావు, ఎంపీఓ విజయ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారు కూరి సురేందర్, జి పద్మ, గాండ్ల సత్యనారాయణ, నేరెళ్ల రాజేశ్వర్, అక్కల శ్రీధర్, ప్రదీప్, అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకూర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రానికి పోటెత్తిన అర్జీదారులు

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తమ దరఖాస్తులను సమర్పిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో తమను అర్హులుగా చేర్చాలంటూ గురువారం దరఖాస్తులను అందించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు టెంటు ఏర్పాటు చేశారు.



## ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి - డి ఆర్ డి ఓ విజయలక్ష్మి



**సోన్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్:**
ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలని డిఆర్డిఓ. విజయలక్ష్మి అన్నారు. స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల మహిళ సమైక్య సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏపీవో మంజుల, ఏపీఎం గంగామణి, మహిళా సమైక్య సభ్యులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మేనిఫెస్టో వాహనం ప్రారంభం



**సోన్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో మేనిఫెస్టో వాహనాన్ని పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య , జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ లు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన సంకల్ప యాత్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి కేంద్రంలో ప్రవేశపెట్టే మేనిఫెస్టోలో ప్రజల యొక్క ఆలోచనలని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయలను చేకూర్చడానికి ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోవడానికి గొప్ప అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఆదిలాబాద్ పార్లమెంటు లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలందరికీ మీ మీ గ్రామంలో తిరిగి తీసుకుంటాయి కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకుని సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటేసి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా బలపరచాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ రాజేశ్వర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు మార గంగారెడ్డి, సంతోష్ ,వెంకటేష్, గడ్డం నర్సయ్య, సందుగారి నవీన్,అహ్మద్ ఖాన్ ,శ్రీనివాస్ వర్మ,ముత్తు పల్లి నరేష్,సత్యనారాయణ ,సుంకరి ముత్యం, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**
సుప్రీంకోర్టు తీర్పును ఎస్బీఐ బ్యాంకు యొక్క వివక్షను నిరసిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఎస్బీఐ ప్రధాన బ్యాంకు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ బిజెపి ఆర్థిక అవకతవకలను నల్లధనం మూలాన్ని దాచి పెట్టేందుకే ఎస్ బి ఐ ని ఉపయోగించుకుంటుందని అన్నారు. ఇందులో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**బెల్లంపల్లి టౌన్, మార్చి 7 సూర్య మేజర న్యూస్**
కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, డి.సి.సి.పి. అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశ ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించినిచ్చి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళాలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పని చేస్తామని అన్నారు. డి.సి.సి.పి. అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా దినోత్సవం కేవలం ఒక్కరోజు జరుపుకునే వేడుక కాదని, మహిళలు ప్రతి రోజు ప్రతి పనిలో నిమగ్నమై దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, మహిళని ఒక ఆదిశక్తిగా పూజించే దేశం మనదని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మహిళలు కుటుంబాన్ని సరిదిద్దుకుంటూ, సమాజానికి మంచి భావితరాలను అందిస్తూ ఉద్యోగాలలో, రాజకీయాలలో, వివిధ ఉన్నత పదవులలో రాణిస్తున్నారని, అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగేందుకు తమ వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందిన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. గర్భస్థ శిశువుగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి 3 సం?ల వరకు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని, ప్రతి శిశువు అపురూప బహుమతి అని అన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో భ్రూణ హత్యల నివారణపై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన మోటార్ సైకిళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ రోజునే బెనిఫిట్స్, మెడికల్ కార్డు, పెన్షన్ ఆర్డర్లు ఇవ్వాలి

**- సిఐటియు నాయకుల డిమాండ్**

**మందమర్రి టౌన్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి కార్మికులు పదవి విరమణ పొందిన రోజునే పెన్షన్ ఆర్డర్ కాపీ, మెడికల్ కార్డును ఇవ్వాలని, గతంలో మాదిరిగా బెనిఫిట్స్ అన్ని అదే రోజు చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ డిమాండ్ చేశారు. గురువారం రిటైర్డ్ కార్మికుల పలు సమస్యలపై మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం 11వ వేతన ఒప్పందం జరిగి 2సం.లు



పైగా గడిచినా ఇప్పటివరకు కొత్త బేసిక్ ప్రకారం పెన్షన్ చెల్లించడం లేదని, పెన్షన్ ఏరియర్స్ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని, గ్రాట్యుటీని కూడా 20 లక్షల కన్నా తక్కువగా వచ్చిన వారికి కొత్త బేసిక్ ప్రకారం లెక్కించి చెల్లించాలని, ఎంఎంసీ తీసుకునే వారికి రావాల్సిన బకాయిలను కూడా ఇవ్వలేదని, పదోవేతన ఒప్పందంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు ఇవ్వాలన్న దాన్ని ఇప్పటివరకు అమలు చేయడం లేదని అన్నారు. 2018 ఫిబ్రవరిలోపు దిగిపోయిన కార్మికులకు 20 లక్షల గ్రాట్యుటీని చెల్లించాలని, వివిధ పనులను నిమిత్తం దూర ప్రాంతాల నుండి జీఎం ఆఫీసుకు వచ్చే వారికోసం కూర్చునేందుకు, త్రాగునీరు వసతి ఉండే విధంగా ఒక రూమును ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, లింగాల రమేష్, రిటైర్మెంట్ కార్మికులు రవీందర్ రెడ్డి, బాపు, నాగయ్య, రమణ, రాజయ్య, నర్సయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్‌ను మరమ్మతులు చేపట్టండి

**మందమర్రి టౌన్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**
పట్టణ ప్రజల ప్రయోజనార్థం సింగరేణి పాఠశాల మైదానంలోని వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేపట్టాలని, మైదానంలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరు కలిసి మందమరి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల క్రితం సింగరేణి పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మించారని, వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి ఇబ్బందికరంగా మారిందని, అలాగే మైదానం చుట్టూ ఉన్న గోడలకు గేట్లు లేకపోవడంతో కుక్కలు గేదలు మైదానంలోనే తిరుగుతున్నాయని, గోడలకు గేట్లు బిగించాలని, జిమ్ మరమ్మతులు తదితర సమస్యలపై జిఎం మనోహర్ చొరవ తీసుకుని మరమ్మతులు చేపట్టాలని కోరడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ షేర్ అసోసియేషన్ సభ్యులు ఏ సత్యనారాయణ, గురుప్రసాద్, వీరేందర్ గౌడ్, అల్వల బాపురావ్, నరేష్, దుర్గం ప్రభాకర్, కొట్టే సత్యం పాల్గొన్నారు.



## రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ నమోదుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### - ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి





**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ నమోదుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోసం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అలాగే వీవీ ప్యాట్ ల మొదటి దశ తనిఖీలు నిర్వహించి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే జాబితాలను రాజకీయ పార్టీలకు అందజేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గాల వారీగా ఫారం 6,7,8 లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి చిరునామా మార్పులు, నకిలీ, మరణించిన వంటి ఓటర్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గంగయ్య, ఆర్డీఓ రత్నకల్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్ మోహన్, శ్రావణ్ రెడ్డి, రవి కుమార్, సయ్యద్ హైదర్, సయ్యద్ మజార్, సిరికొండ రమేష్, నూతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో మహిళ దినోత్సవం

**గుడిహత్నూర్ మార్చ్ 7మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో. గురువారం మహిళ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఎంపీపీ ఛాంబర్ లో కేక్ కట్ చేశారు అనంతరం మహిళా పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ మహిళా సిబ్బంది,ఎంపీడీవో కార్యాలయం మహిళా సిబ్బందిని శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసీ పతంగే బ్రహ్మానంద్, ఎంపీపీ కేంద్రే జ్ఞానోభా, ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై,ఎంపీఓ సుధీర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనీస పెన్షన్ 1000 రూపాయలకు కేంద్రం ఆమోదం

### - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**మందమర్రి టౌన్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**

వెయ్యి రూపాయల కనీస పెన్షన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్ఓ) రిటైర్డ్ బొగ్గు కార్మికుల పెన్షన్ వెయ్యి రూపాయలకి పెంచాలని ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుల 180వ సమావేశంలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి ప్రతిపాదన మేరకు కేంద్రం ఆమోదం తెలిపిందని అన్నారు. పెన్షన్ పెరుగుదలతో 1.2 లక్షల మంది రిటైర్డ్ బొగ్గు కార్మికులకు ప్రయోజనం చేకూరనుందని బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియా ద్వారా వెల్లడించారని తెలిపారు. బొగ్గు రంగంలోని పింఛన్ దారుల అంచనాలను నెరవేర్చి, కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ నెలకు వెయ్యికి పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని బొగ్గు శాఖ మంత్రి తన ప్రకటనలో తెలిపారన్నారు. 1998 కోల్ మైన్ పెన్షన్ స్కీం కింద తక్కువ పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు దాదాపు 1.2 లక్షల మంది పెన్షనర్లకు నెలకు వెయ్యి రూపాయల కనీస పెన్షన్ పొందుతారని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



**సిరికొండ,మార్చి07, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రములో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉమెన్స్ డే సందర్భంగా ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ యస్మీన కు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, రెవెన్యూ అధికారులు విలాస్, వసంతరావు, అమోల్, దేవిదాస్, రాజేశ్వర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ



**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినమున సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవమునకు హాజరు కావలసిందిగా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు మరియు ఆలయ కమిటీ సభ్యులు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గొప్పది

### శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. నవీన్ కుమార్



**మందమర్రి టౌన్, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్.**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ పాల్గొని ముందుగా మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులతో కేక్ కట్ చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించాగా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ. నవీన్ కుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర గొప్పదని, ఒకప్పుడు సమాజ కట్టుబాట్ల వల్ల ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారని నారిమణుల గొప్పతనాన్ని చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్, డీన్ ఎర్ర.సంపత్, సి బ్యాచ్ రవి, ప్రైమరీ ఇంచార్జి సునీత, ఉపాధ్యాయ బృందం, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా వీరిని పాఠశాల యాజమాన్యం, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజియం యం. రాజు, ఎజడ్ఎసి శివ కోటేశ్వరరావులు మందమర్రి శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత



**నేరడిగొండ మార్చ్ 7,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుప్టీ గ్రామంలో సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య నిర్వస్తున్నతెలంగాణా పార్కులో నేరడిగొండ ఎస్సై శ్రీకాంత్ మొక్కలు నాటి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు యాదవ్ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి మందుల రమేష్ విడిసి చైర్మన్ శ్రీధర్ మాజీ చైర్మన్ నవీన్ చారి ,బాధ వెంకటరమణ, నరేష్ ,రమణ ,వెంకటరమణ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారుమరియు అనంతరం మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ కి సన్మానం చేసారు.

## కాకా క్రికెట్ టోర్నీ నియోజకవర్గ రన్నర్స్‌గా కాసిపేట మండలం

### - ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేత

**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రైజ్ మనీ ని కాసిపేట మండల అద్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఇందులో బెల్లంపల్లి నియోజకవర్గంలో మొదటి బహుమతి బెల్లంపల్లి, రెండవ బహుమతి కాసిపేట మండలాల జట్టు కెప్టెన్ జాడి శివ టీమ్ మనేజర్ మైదం రమేష్, గోలేటి స్వామి కి మనిప్రైజ్ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతులమీదుగా అందజేశారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

**కౌటాల మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల రీజనల్ మేనేజర్ టి. మురళీ మనోహర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై. ఈ సందర్భంగా కౌటాల శాఖ పరిధిలో గల గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించిన ఉద్యోగులు సమాజంలో సగమైన మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వృత్తి వ్యాపారాలలోకి విస్తరింపజేసి సమాజ సార్వభౌమత్వంలో భాగస్వాములను చేసే దిశలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పిస్తూ ఆర్థిక సాధికారత సాధనలో మహిళలు పురోగమించేలా చేస్తున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ విధి నిర్వహణలో అహరహం శ్రమిస్తున్న 16 గురు మహిళలని జ్ఞాపిక, శాలువాలతో సత్కరించడం జరిగింది. వారు కొండ కమల, అధ్యక్షురాలుబీ కదారి తులిశమ్మ, సెక్రటరీబీ గోగర్ల తిరుపతమ్మ, అకౌంటెంట్‌బీ దుర్గం మీరాబాయి, కోశాధికారిబీ కామ్రే గీత, కంప్యూటర్ ఆపరేటర్‌బీ వగాడె రాజమణి, సిసిబీ రామ్ టెంకి కుసుమ, సిసిబీ కాసర్ల రాజేశ్వరి, సిసిబీ కోబ్రగడ కుసుమ, సిసిబీ అవుత్కార్ కల్పన, సిసిబీ నందిపేట శ్రీలత, వివోఏబీ డోంగ్రి జ్యోతి, వివోఏబీ ఎల్కార్ పద్మ, వివోఏబీ కోట్రంగి ప్రతిభ, వివోఏబీ ఇందు, వివోఏ లకు ఈ సందర్భంగా మొమెంటో, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టి మురళీ మనోహర్ రావు మాట్లాడుతూ మహిళలకు రుణ సదుపాయం కల్పిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడడంలో తమ తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ గారైన శ్రీమతి శోభ ఆధ్వర్యంలో బ్యాంకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నదని తెలియజేశారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లు స్త్రీలు కావడం మహిళల అభ్యున్నతిని సూచిస్తున్నారని తెలియజేశారు సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశలో ఆర్థిక సహకారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని ఇదంతా చైర్మన్గా శోభ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిగా తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి సమాజాన్ని ముందుకు నడపడంలో పురుషుల కన్నా ఎక్కువ బాధ్యతలు తీసుకొని కుటుంబాన్ని సమాజాన్ని అభివృద్ధిపరిచే దిశలో ముందుంటారని తెలియజేశారు. ఇప్పటికీ మనము సీతారాములు, పార్వతీ పరమేశ్వరులు, అమ్మానాన్న అంటూ సమాజంలో మహిళలనే మొదటి స్థానం ఇచ్చి గౌరవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌటాల శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ మానవజాతి ప్రారంభంలో మహిళలే నిర్ణయాత్మక శక్తిగా ఉండేవారని పురుషులు వారిని అనుసరించే వారిని తర్వాత సమాజం పురుషాధిక్యత దిశగా పయనించింది అని తెలియజేశారు. దేవతలలో కూడా మహిళలకే అధిక ప్రాధాన్యత కలదని ధనానికి శ్రీలక్ష్మిని, చదువులకు సరస్వతీదేవిని, శక్తికి పార్వతీదేవిని అధిదేవతగా పూజిస్తున్నారు అని తెలియజేశారు. సమాజ ప్రగతిలో మహిళలది గొప్ప పాత్ర అని శివాజీని అతని తల్లి జిజియాబాయి గొప్పగా పెంచడం వల్లనే చరిత్ర పురుషుడు అయ్యాడని తెలిపారు. ఇందిరాగాంధి,మార్గరెట్ థాచర్, మలావత్ పూర్ణ మొదలగు స్త్రీలందరూ మహిళా సాధికారత దిశలో స్త్రీల యొక్క పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన మహిళల్లో పెట్టుబడి పెట్టండి – పురోగతిని వేగవంతం చేయండి ' అనే కాన్సెప్ట్ ను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందుకు తీసుకెళుతున్నదని తెలియజేశారు. కౌటాల ఏపిఎం ముక్తేశ్వర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎంతో కృషిచేసి మహిళా విద్యను వ్యాప్తి చేయడం వలన ఈ రోజు మహిళలు అధికంగా పురోభివృద్ధిలో ఉన్నారని తెలియజేశాడు. రవీంద్ర నగర్ శాఖ మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ సెల్ఫ్ యొక్క మహిళా ఉద్యోగుల సహకారం వలననే తీసుకున్న రుణాల యొక్క చెల్లింపు సక్రమంగా జరిగి మహిళలకు మరింత రుణాల అందించే దిశగా బ్యాంకు పయనిస్తున్నదని తెలిపారు. మండల సమాఖ్య కార్యదర్శి తులిశమ్మ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ఆర్థిక సహాయం సమయానికి అందుబాటులోకి రావడం వలన తాను చిన్న స్థాయిలో వ్యాపారాన్ని మొదలుపెట్టిన గౌరవప్రదమైన స్థాయికి చేరుకుంటున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కౌటాల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు గోపి, భాస్కర్, సీఎస్పీ మోరేష్, చింతల మానేపల్లి ఏపిఎం తిరుపతి, సీసీలు శంకర్, తిరుపతి బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్కారం పొందిన 16 మంది మహిళలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గర్భిణీలు ,బాలింతలకు
## న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**సారంగాపూర్, మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**

గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేశారు. గర్భిణీలకు ప్రొటీన్, విటమిన్(న్యూట్రిషన్) కిట్లను డ పంపిణీ చేసి ఈ సందర్భంగా డాక్టర్ వేదవ్యాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ, బాలింతలు రక్తహీనతతో పాటు, పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తమకు దృష్టికి వచ్చిందన్నారు. తమ వంతుగా ప్రొటీన్, విటమిన్‌లతో కూడిన కిట్లను అందించాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. సారంగాపూర్ మండలంలోని 30మంది మాతృమూర్తిలకు ఈ కార్యక్రమం ద్వారా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్ లు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**సారంగాపూర్ మార్చి 7 సూర్య మేజర్ న్యూస్**

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.ఆయన చెప్పిన వివరాల ప్రకారం జేవులి గ్రామానికి చెందిన మయ్యారి రమేష్(50) స్వర్ణ ప్రాజెక్టు నందు లష్కర్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన సోమవారం డ్యూటీ చేసుకొని తిరిగి నిర్మల్కు బైక్‌పై వెళుతుండగా జామ్ గ్రామంలో రోడ్డుపై బైక్ అదుపుతప్పి పడిపోవడంతో తలకి బలమైన గాయమవ్వడంతో వెంటనే నిర్మల్ దేవేందర్ రెడ్డి హాస్పిటల్ చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం అందాజ ఉదయం 8:30 గంటలకు మృతి చెందాడు. తన కుమారుడు కళ్యాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట,మార్చ్ 7 సూర్య మేజర్ న్యూస్**

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సరోజ, సూపరింటెండెంట్ దేవేందర్ రావు, ఎంపీఓ విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ , కార్యాలయ మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







## విద్యార్థులు చదువుతో పాటు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడాపోటీలలో రాణించాలి.. - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 7, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా క్రీడాపోటీల్లో పథకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీలలో రాణించాలని అన్నారు. ఉన్నత స్థానాల్లో నిలిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల జార?ండ్ రాజధాని రాంచీలో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీల్లో 7వ ర్యాంకు సాధించిన ఎన్. మాధురిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తమిళనాడులో ఫిబ్రవరి 18 నుండి 21 వరకు జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో పథకాలు సాధించిన జె.నిర్విజ్ఞ, బి.స్వేచ్ఛా రెడ్డి, జె.కావేరి, డి.నిఖిత, ఆర్.స్వాతి లను పథకాలు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 26 నుండి జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో జరగనున్న సబ్ జూనియర్ క్రీడా పోటీల్లో భైంసా మండలం పాంగ్రి గ్రామానికి చెందిన విద్యార్థి రామ్ చరణ్ పాల్గొననున్నారని తెలిపారు. వ్యాయమ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీ.వై.ఎస్.వో నఫే ఖాన్, వ్యాయమ ఉపాధ్యాయులు సాయి కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ కె. మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

- ఆద్యంతం అబ్బురపరిచిన పాటలు, ప్రదర్శనలు.
- ఆదర్శవంత ప్రసంగాలతో ఆకట్టుకున్న వక్తలు.
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థినుల విశిష్ట వస్త్రధారణ

**బెల్లంపల్లి, మార్చి 7, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే కళాశాలలో ఉత్సవ సంబరం కనిపించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎన్జీవో విభాగం నుంచి "ప్రవీణ్ షారోన్ చారిటబుల్ ట్రస్ట్" ఫౌండర్ మెంబర్ సిస్టర్ షారోన్, ప్రభుత్వం విభాగం నుంచి బెల్లంపల్లి ఏటీవో ఎం. సంధ్యారాణి హాజరయ్యారు.

### లక్ష్యసాధనకు కృషి చేయాలి...

విద్యార్థులు చదువుతోపాటు సంస్కారమూ అలవర్చుకోవాలని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాని సాధనకు అహర్నిశలు కృషి చేయాలని సిస్టర్ షారోన్ పిలుపునిచ్చారు. మగవారి విజయంలో స్త్రీ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మానవ జన్మకు సార్ధకత ఉండాలని అన్నారు.

### ఉన్నత స్థానానికి చేరుకోవాలి...

బెల్లంపల్లి ఏటీవో ఎం సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ సాటి మహిళకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

### ఆదర్శ మహిళలే స్ఫూర్తి...

వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన ఆదర్శ మహిళలను నేటి సమాజంలోని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎలాంటి వివక్ష లేకుండా మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు దక్కాలని వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీలత ఆకాంక్షించారు. మహిళా దినోత్సవ విశిష్టతను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎం.ఏ. రేష్మా వివరించారు.

### ఆలోచింపజేసిన ప్రదర్శనలు...




ఈ సందర్భంగా "మగువా.. మగువా.." అన్న పాటపై కొన్ని మాటలతో కూడిన ప్రదర్శన ఆలోచింపజేసింది. మహిళల యొక్క విలువను తెలియజేసింది. పలువురు విద్యార్థులు మహిళల యొక్క గొప్పతనంపై పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగా అభివృద్ధిపై దృష్టి సారిస్తాం

**-ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**భైంసా,మార్చ్ 07,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు.భైంసా పట్టణంలోని అనసూయ పవర్ నగర్ లో మన ఊరు-మనబడి కార్యక్రమంలో 61 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతేకాకుండా పాఠశాల అభివృద్ధిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్శీకర్ శ్రీనివాస్ సేవలు అభినందనీయమన్నారు.12 మంది విద్యార్థుల నుంచి 250 మంది విద్యార్థుల సంఖ్య పెంచడంలో 10 సంవత్సరాల పాటు శ్రమించడం గొప్ప విషయం అని కొనియాడారు.అనంతరం ఆయనను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.పాఠశాల అభివృద్ధికి పాటుపడిన కౌన్సిలర్ చందులాల్ ను కూడా ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి పాటుపడిన గత పాలకులను ఆయన అభినందించారు.పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ




అబ్దుల్ రజాక్, మండల విద్యాధికారి సుభాష్ ,జెడ్పీటీసీ సోలంకి భీమ్ రావ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్,పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్,కౌన్సిలర్లు దిలీప్,రావుల పోశెట్టి, వడ్నప్ శ్రీనివాస్,నాయకులుతుమ్మొల్ల దత్తాత్రి, లింగురాం,పిఆర్టియు,ఎస్టియు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,బీజేపీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుంటుంబాన్ని రామర్శించిన ఆడే గజేందర్

**నేరడిగొండ మార్చ్ 7సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దంశ తాండ గ్రామానికి చెందిన లింగు పటేల్ కోడలు మరణించడంతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేంధర్ వారి ఇంటికి వెళ్లిపరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ



నాయకులు పాల శంకర్, జనార్ధన్, మధుకర్ ,రావు , బసన్ దాస్, సుదర్శన్ ,శంకర్, తదితరులున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, మార్చ్ 7, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి మైదానంలో గల సిఇఆర్ క్లబ్ లో ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రతిజ్ఞతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సేవాధ్యక్షురాలు రాధాకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శ్రీరాంపూర్ సింగరేణి యాజమాన్యం అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని,మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని మహిళలు అనేక రంగాలలో వివిధ సంస్థలలో అధిపతులుగా ఉండటం చెప్పుకోదగిన విషయమని పేర్కొన్నారు.మహిళలు వివిధ కంపెనీలలో పని చేస్తూ వారి యొక్క వృత్తిని, కుటుంబ బాధ్యతలను దిగ్విజయంగా పూర్తి చేయడం పేర్కొనదగిన విషయమని అన్నారు.సింగరేణి సేవా సమితి ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులను శ్రీరాంపూర్ ఏరియా పరిసర ప్రాంత మహిళలు నేర్చుకోవడం అలాగే వారు సొంతంగా తమ కాళ్ళ పైన తాము నిలబడడానికి చేస్తున్న ప్రయత్నం అనిర్వచనీయమని కొనియాడారు.అనంతరం జీఎం సంజీవ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో



పాల్గొనడానికి విచ్చేసిన శ్రీరాంపూర్ ఏరియా మహిళా మణులందరికీ శుభాభినందనలు తెలియజేసి మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెట్టి ఏ రంగంలోనైనా ముందుండడానికి కృషి చేస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిమ్ వి పురుషోత్తమ రెడ్డి, ఏఐటియుసి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, డిజిఎం పర్సనల్ పి అరవింద రావు, సీనియర్ పిఓ పి కాంతారావు, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, శారద, తిరుమ, రజిత, మంగ, సునీత, భారతి, మమత, సేవా సభ్యురాళ్ళు, శ్రీరాంపూర్ ఏరియా మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### జనరల్ మేనేజర్ కార్యాలయంలో కేక్ కటింగ్ ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనరల్ మేనేజర్ గారి కార్యాలయంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ధరణి డ్రైవ్ సద్వినియోగం చేసుకోవాలి



ముధోల్,07మార్చ్,సూర్య, మేజర్ న్యూస్

రైతులు సుదీర్ఘంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలపై ప్రభుత్వం ధరణి డ్రైవ్ తో పరిష్కరించుకోవచ్చు ఆర్ఐ నారాయణ అన్నారు గురువారం మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో నిర్వహించిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ,రవి కుమార్, గంగాధర్. ఎమ్మిడి సాయన్న పాల్గొన్నారు.

### ముధోల్‌లో ఘనంగా సంత్ రోహిదాస్ 647 మహారాజ్ జయంతి



ముధోల్,07మార్చ్, సూర్య,మేజర్ న్యూస్

మండల కేంద్రమైన ముధోల్ లోని జగద్గురు సంత్ రోహిదాస్ మహారాజ్ 647వ జయంతి ఉత్సవాలను మోచి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సంత్ రోహిదాస్ మహారాజ్ చిత్రపటాన్ని అలంకరించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో స్థానిక మోచి సంఘం సభ్యులతోపాటు పంజాబ్ కు చెందిన భక్తుల సైతం పాల్గొన్నారు. అనంతరం సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో సంత్ రవిదాస్ మహారాజ్ జీవిత విశేషాలను వివరించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ ఎస్సైలు సాయికిరణ్, మోహన్ రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు చేపట్టారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ ను సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు

కాగజ్ నగర్ టౌన్,07మార్చ్, సూర్య,మేజర్ న్యూస్

కాగజ్నగర్ పట్టణంలో అవిశ్వాసం అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ వైస్ చైర్మన్ స్వామి శెట్టి రాజేందర్ ను గురువారం విద్యుత్ ఉద్యోగుల సంఘం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి పెండ్యాల వెంకటేష్, కాగజ్నగర్ డివిజన్ అధ్యక్షుడు రావుల మురళీధర్, నాయకులు శ్యాంబాబు,ఆర్ మల్లయ్య, తిరుపతి, విద్యుత్ ఉద్యోగులు రవీందర్,రంజిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగోబాను దర్శించుకున్న జిల్లా కలెక్టర్



ఇంద్రవెల్లి 07మార్చ్,సూర్య, మేజర్ న్యూస్

మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువు దీరిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం దర్శించుకున్నారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన నాగోబా ఆలయం లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు ఆలయం యొక్క విశిష్టతను మెస్రం వంశీయుల పెద్దలతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ తరపున ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఆదివాసి అమరవీరుల స్తూపం వద్ద చేరుకొని అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్త, మండల అధికారులు ఉన్నారు.

### శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు శివరాత్రి పండుగ

ముధోల్,07మార్చ్, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రమైన ముధోల్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గు రువారం ముందస్తుగా మహాశివరాత్రి పర్వదినాన్ని



వైభవంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా విద్యార్థులు పరమశివుని ప్రతిరూపాన్ని ఏర్పాటు చేసి శివలింగానికి పూజలను చేశారు. అ నంతరం విద్యార్థులు వేసిన శివుని వే ష ధారణ పలువురిని ఆకట్టుకు న్నాయి. దీంతో పాఠశాల ఆవరణలో ఓం నమశ్శివాయ అంటు నామస్మ రణతో మార్మోగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆచార్యులు శివరాత్రి పండుగ విశిష్టతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహిళల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి

కడెం,మార్చి 7, సూర్య మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం రోజున డ్రీమ్ సొసైటీ వారు మండల కేంద్రం లోని రైతు వేదిక లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి తోనే మన దేశ, రాష్ట్ర అభివృద్ధి వుంటుందని అన్నారు. ఈ దినోత్సవంలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి , గెలుపొందిన వారికి బహుమతులను అందజేసమని సొసైటీ సభ్యులు అన్నారు. అదేవిధంగా తమ తోటి మహిళలకు వారి ద్వారా సేవలు అందిస్తు , తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ ఉన్నటువంటి ఐసీడీఎస్ సూపర్వైజర్స్ సహినాస్ మరియు సూపర్వైజర్ రాధా ,ఐకేపీ సిబ్బంది జ్యోతి పద్మజా తదితరులనుసన్మానించమని సొసైటీ సభ్యులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ డిపిఓ రాజేందర్ రెడ్డి మరియు డ్రీమ్ సొసైటీ మేనేజర్ ప్రణతి మరియు డ్రీమ్ యొక్క కడెం మండల కోఆర్డినేటర్ సంధ్య , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సహినాజ , రాధా మరియు అంగన్వాడీ టీచర్స్ సంధ్య మరియు ఐకెపి ఎపిఎం సీసీలు స్వామి నరసయ్య విట్టల్ , పద్మజ , జ్యోతి , మరియు వివోఏలు మరియు కన్నాపూర్ మద్దిపడగ, కొత్త మద్దిపడగా , ధర్మాజీపేట్ యొక్క మహిళలు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ముధోల్,07మార్చ్,సూర్య, మేజర్ న్యూస్

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో ముంద స్తుగా అంతర్జాతీయ మహిళ దినోత్స వాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయులు ఘనంగా మహిళా దినోత్సవాన్ని గురువారం జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీ లేకపోతే జననం, గమనం లేదని అసలు సృష్టియే లేదని స్త్రీశక్తి స్వరూపమని అన్నారు.అమ్మ మనకు ప్రత్యక్ష దైవ



మని, మొదటి గురువు అని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరు స్త్రీని గౌరవిం చాలన్నారు.అనంతరం మహిళ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంద ర్, డైరెక్టర్, చైర్మన్ పోతన్న యాదవ్ భీమ్రావు దేశాయ్ తదితరులున్నారు.

### కేజీబీవీ పాఠశాల ఎదుట విద్యార్థుల ఆందోళన



చింతలమానేపల్లి,,07మార్చ్, సూర్య మేజర్ న్యూస్

చింతలమానెపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆందోళనదిగారు. సందర్భంగా విద్యార్థులకు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సెకండ్ హ్యాండ్‌లో మొత్తం 14 మంది విద్యార్థులను ఉన్నామని, మ్యాథ్స్‌కు సంబంధించిన టీచర్ లేకపోవడంతో 3 నెలల క్రితమే మాస్ టీచర్ కావాలని లెటర్‌రాసి విద్యార్థులు ఇన్చార్ ఎస్ఓ. శ్రీదేవికి లెటర్ ఇచ్చామని విద్యార్థులు చెప్పారు.ు కానీ ఆమె ఏమాత్రం పట్టించుకోలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు .గురువారం జరిగిన మ్యాస్ పరీక్ష సరిగా రాయలేదని మధ్యాహ్నం నుండి బయట నిలబెట్టి అన్నం కూడా పెట్టకుండా ఉంచిందని విద్యార్థులు తెలిపారు. మీరు చాలా ఎక్కువ చేస్తున్నారు మీపై కేసులు పెట్టిస్తానని బెదిరించారని ఈ సందర్భంగా విద్యార్థులు వాపోయారు. హాస్టల్ నుండి సాయంత్రం మండల కేంద్రంలోని ఫ్రెండ్ వాళ్ళ బాబాయ్ ఇంటికి వెళ్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.

## మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చెయ్యాలి

### - సామాజిక కార్యకర్త, సమాచార హక్కు చట్టం 2005 మండల అధ్యక్షుడు ప్రేమెందర్

తలమడుగు,07మార్చ్, సూర్య మేజర్ న్యూస్

స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ లో సమాచార బోర్డులను ఏర్పాటు చెయ్యాలని ఎంపిడిఓ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం 2005 మండల అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమెందర్ మాట్లాడుతూ సమాచార హక్కు గురించి తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత రాజ్యాంగ బద్ధమైన సమాచార హక్కు చట్టం ను మండల గ్రామ స్థాయి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ప్రకారం పూర్తి సమాచారం తో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చెయ్యాలి అదే విధంగా ప్రజలకు చట్టం మీద అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు .